తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, సెప్టెంబర్ 20, 2025 | సంపుటి-1 సంచిక-283 పేజీలు- 11
The Largest Readers Local Digital Daily

## దెబ్బతిన్నరోడ్లు మరమ్మతు చేయాలి

- ఎన్‌డీఆర్ ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు జిల్లాకు ఐదు కోట్లు మంజూరు
- విద్యా, వైద్య సౌకర్యాలు మెరుగు కు సీఎస్ఆర్ నిధులు
- జిల్లాలోని కంపెనీలు సామాజిక బాధ్యతగా సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

5





# సర్కారు భూములకు కుచ్చుటోపి!?

## సోలార్ కంపెనీల మాయాజాలం

- రాజకీయ అండదండలతో రెవెన్యూ రికార్డుల్లో గందరగోళం
- ఉన్న కుంటలు లేనట్లు.. లేని భూములు ఉన్నట్లు చూపుతున్న వైనం
- టేక్మాల్ సోలార్ కోసం కొన్నది ఎంత?.. ఉన్నది ఎంత?
- అందులో నాలా కన్వర్షన్ ఎంత..?
- పత్రికల్లో వార్తలొస్తే అధికారులకు మామూళ్ల పండగే



టేక్మాల్ మండల సోలార్ ప్రాజెక్టులో అక్రమాలకు అదుపు లేకుండా పోయింది.. సబ్సిడీతో ప్రవేశపెట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టులో భాగంగా మంజూరైన వాటిలో అవినీతి అక్రమాలు అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తుంది. సోలార్ ప్లాంట్లలో అవినీతి జరిగిందంటూ పత్రికల్లో కథనాలు వస్తే సంబంధిత అధికారులు మామూళ్లతో పండుగ చేసుకుంటున్నారు అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా చెరువులు ఉండే ఫుల్ ట్యాంక్ లెవెల్ ఎఫ్‌టీఎల్ ప్రభుత్వ భూములు సాగుకు పనికి వచ్చే భూములను సైతం సోలార్ కంపెనీలకు కట్ట బెట్టారు. అప్పట్లో రెవెన్యూ శాఖ సంపూర్ణ సహకారాలు అందిస్తూ మండలంలో రికార్డులను తారుమారు చేసి గందరగోళం సృష్టించిన విషయం తెలిసిందే. ఇంత జరిగినా ఉన్నతాధికారులు ఎవరు కూడా సోలార్ ప్లాంట్ల అవినీతిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అసలు సోలార్ ప్లాంట్లు కొనుగోలు చేసిన భూముల్లో కుంటలు ఎన్ని ఉన్నాయి ? ఎన్ని కనుమరుగయ్యాయి? అనేది తేలాల్సి ఉంది. అంతేగాకుండా నాలా కన్వర్షన్ ఎంత జరిగిందో స్పష్టం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

(టేక్మాల్-సిరిన్యూస్)

వివరాలు 3 లో



## వర్టికల్ విభాగంలో మెరుగైన పనితీరు

- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలి
- ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి
- సిబ్బందికి వారాంతపు సెలవును అమలుపరచండి
- మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ లో భాగంగా అధికారులకు < పలు సూచనలు
- జిల్లా ఎస్పీ.పరితోష్ పంకజ్

2

# విద్యార్థులు సేఫ్..

## అస్వస్థతకు గురైన పిల్లలు..

## ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యుల వెల్లడి

- చికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్
- ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను ఆరా
- అత్యవసర వైద్య సేవలు అందిస్తూ పటిష్ట చర్యలు
- ఆహారం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు
- త్వరలో జిల్లాలోని అన్ని హోటల్స్ రెస్టారెంట్లను ఆకస్మిక తనిఖీలు
- నిబంధనలు పాటించిన వారిపై కఠిన చర్యలు



2



5

## గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్ల అందజేత

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

- కలెక్టర్ రాహుల్ రాజ్
- చికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించిన కలెక్టర్
- ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను ఆరా తీసిన కలెక్టర్
- అత్యవసర వైద్య సేవలు అందిస్తూ పటిష్ట చర్యలు
- ఆహారం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు
- త్వరలో జిల్లాలోని అన్ని హోటల్స్ రెస్టారెంట్లను ఆకస్మిక తనిఖీలు
- నిబంధనలు పాటించిన వారిపై కఠిన చర్యలు

# విద్యార్థులు సేఫ్..

## అస్వస్థతకు గురైన పిల్లలు.. ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యుల వెల్లడి





**చేగుంట సెప్టెంబర్ 23 (సిరి న్యూస్):** ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పరిశుభ్రమైన, వంట ప్రాధాన్యతనిస్తూ ఆహారం కలుషితం కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ యాజమాన్యాలను ఆదేశించారు. మంగళవారం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి కలుషిత ఆహారం వల్ల చేగుంట మండలం, ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మదర్స విద్యార్థుల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతు న్న వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మదర్స ముస్లిం ప్రైవేట్ వసతి గృహంలో, బీహార్ రాష్ట్రానికి సంబంధించి పిల్లలు 25 మంది, వసతి పొందుతున్నారని, సోమవారం రాత్రి వారు తీసుకున్న భోజనంలో నాణ్యత లోపించి 10 మంది వాంతులు, విరోచనాలతో అస్వస్థత గురి కావడం జరిగిందని, పదిమంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతను దృష్టిలో పెట్టుకుని 108 అంబులెన్స్ లో రామాయణం పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించడం జరిగింది అన్నారు తక్షణ సహాయ చర్యలపై వారి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడే వరకు వైద్య సేవలు అందించాలని రామాయంపేట వైద్యాధికారులకు అధికారులకు సూచించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. కలుషిత ఆహారం సంఘటనపై పూర్వోపరాలు తెలుసుకోవడానికి మెడికల్ బృందాన్ని కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, విద్యాసంస్థలు, హోటల్స్ రెస్టారెంట్లను ఆహారం పరిశుభ్రతలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఆరోగ్యంగా ఉండటానికి వంటగదిని, ఆహారాన్ని శుభ్రంగా ఉంచుకోవడం. ఆహారాన్ని వండే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పాత్రలు, కట్టింగ్ బోర్డులను శుభ్రంగా ఉంచడం, తాజా పదార్ధాలను వాడటం, వండిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వంటివి పరిశుభ్రమైన వంటలో ముఖ్యమైనవిగా పేర్కొన్నారు.



# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌తో ఉపాధి అవకాశాలు

### జిలా కలెకర్ రాహుల్ రాజ్

**మెదక్ సెప్టెంబర్ 23 (సిరిన్యూస్):** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈసందర్భంగా భవన నాణ్యత ప్రమాణాలు, మిగిలి ఉన్న పనులపై పూర్తి చేయవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లోఅత్యాధునిక సాంకేతిక విద్య అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ముందుకు పోతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ అనురాధ,డిఈ రాందాస్, ఎలక్ట్రికల్ డిఈ.వాణిలత, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్టికల్ విభాగంలో మెరుగైన పనితీరు

- ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును చేయాలి
- పెండింగ్ కేసులు ఛేదనకు, ఎబ్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ కు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి
- ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలి
- ఇన్వెస్టిగేషన్లో మెళకువలు నేర్చుకోవాలి
- డైల్-100 కాల్స్ కు త్వరగా స్పందించాలి
- ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి
- సిబ్బందికి వారాంతపు సెలవును అమలుపరచండి
- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు
- జిల్లా ఎస్పీ.పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్):** మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసుల పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ (పౌర సేవలు, పర్యవేక్షణ), దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచేందుకు సాంకేతికత వినియోగం వంటి 2-వర్టికల్ విభాగాలలో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం నిలిచిందని, అందుకు కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులను, సిబ్బంది ఎస్పీ గారు అభినందించారు. ఇదే ఉత్సాహం మునుముందు కూడా కొనసాగించి, అన్ని వర్టికల్ విభాగాలలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని సూచించడం జరిగింది. అండర్-ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ ఎబ్.బి.డబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టిగేషన్ లో వేగం పెంచాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఇన్వెస్టిగేషన్లో ఏవైనా సందేహాలు ఉంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, నివృత్తి చేసుకోవాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు, ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ కొరకు సబ్-డివిజన్ పరిదిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పెండెన్సీ తగ్గించాలన్నారు. ఎస్.హెచ్.ఓ లు తమ ఏరియాలో గల ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆయా ప్రాంతాలలో గల సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలికలై నిఘా ఉంచాలని అన్నారు. బ్లూకోల్ట్స్, నైట్ పెట్రోలింగ్ సిబ్బంది ఫింగర్ప్రింట్ డివైస్ లను వినియోగిస్తూ అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. ఆన్లైన్ మోసాలపై సోషల్ మీడియా, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్ ద్వారా మరియు కమ్యూనిటి పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గుర్తు తెలియని నెంబర్ల నుండి కాల్స్, వీడియో కాల్స్ చేస్తూ, పోలీస్ అధికారులం అంటే నమ్మరాదని, డిజిటల్ అరెస్ట్ లు ఉండవని గుర్తించాలన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట గోల్డెన్ అవర్ లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www. cyber crime. gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ అన్నీ కుల మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో మరియు పరిశ్రమలలో తదితర ముఖ్యమైన ప్రాంతాలలో కమ్యూనిటీ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా, ఇంటి రక్షణకై ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలలో ప్రజలకు ఉపయోగపడే, వీధి రోడ్డుకు ఉన్న కెమెరాలను నేను సైతం కెమెరాలుగా జియో ట్యాగ్ చేయించే విధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం యస్.హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ. ప్రతి వెహికిల్ ను రెగ్యులర్ సర్వీస్ చేయిస్తూ, ఎలాంటి రిపేర్స్ లేకుండా పూర్తి కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. ఈ వాహనాల తనిఖీలలో ఎఆర్ డియస్పీ నరేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ. రామారావ్ ఉన్నారు. వివిధ విభాగాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి, రివార్డ్ లు, అప్రిసియేషన్ లను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు.ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్, డియస్పిలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, రవి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్-ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.





# సర్కారు భూములకు కుచ్చుటోపి!?

## సోలార్ కంపెనీల మాయాజాలం



- రాజకీయ అండదండలతో రెవెన్యూ రిక్టారుల్లో గందరగోళం
- ఉన్న కుంటలు లేనట్లు.. లేని భూములు ఉన్నట్లు చూపుతున్న వైనం
- టేక్మాల్ సోలార్ కోసం కొన్నది ఎంత?.. ఉన్నది ఎంత?
- అందులో నాలా కన్వర్షన్ ఎంత..?
- పత్రికల్లో వార్తలొస్తే అధికారులకు మామూళ్ల పండగే

**(టేక్మాల్ - సిరిన్యూస్)** మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో వలు సోలార్ కంపెనీలు ఉత్తమ ప్రాజెక్టు పనులను కొనసాగించి సోలార్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. టేక్మాల్ మండలంలో పల్వంచ, సాలోజిపల్లి, కాద్లూర్, కోరంపల్లి, ఎల్లంపలి, హసన్ మహమ్మద్ పల్లి, టేక్మాల్ గ్రామాల్లో ఉన్న భూమిని రైతుల వద్ద కొనుగోలు చేసి సోలార్ యాజమాన్యానికి అప్పగిచ్చింది. ప్రభుత్వ భూములైన కుంటలను, చెరువులను, శిఖం భూములను సైతం కబ్జాలోకి తీసుకున్నారు. సోలార్ యాజమాన్యం దళారులతో కలిసి ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుంటూ సోలార్ నిర్మాణాన్ని కొనసాగించింది. ఇందుకు సంబంధించిన అధికారులు, మధ్య వర్తులు తమ సొంత భూములను అప్పగించినట్లు ప్రభుత్వ భూములను సోలార్ యజమానులకు అప్పగించి తమకేం సంబంధం లేదని చేతులు దులుపుకున్నారు. టేక్మాల్ మండ లంలోని కొందరు రైతులు అప్పట్లో ఉన్నతాధికారులను సంప్ర దించారు. అదే హసన్ మహ్మద్ పల్లి, పరిదిలోని ఎర్రకుంట విషయంలో రైతులు సొలర్ పలకలు ధ్వంసం చేసిన విషయం తెల్సిందే. జింకొ నిబాయి తండ పరిధిలోని కావువానికుంటను సోలార్ కంపె నీ కంచె వేసి నిండిన నీటిని వర్షం పడ్డటప్పుడు ఆ వర్షం నీటిని తోడెస్తున్నరూ . ఇప్పటి వరకు ఉన్న కుంటలు ఎన్ని..? ప్రభుత్వ భూములు ఎన్ని..? సోలార్ కంపెనీలు కొనుగోలు చేసిన భూములు ఎన్ని వాటి తాలూకు రికార్డులు ఎవరిని అడిగినా తమకేం తెలియదంటూ చేతులెత్తేస్తున్నారు.



### అధికారుల తీరు హాస్యాస్పదం...

సిరి దినపత్రికలో వచ్చిన కథనాలకు ఇరిగేషన్ శాఖ అధికారులు విచారణ చేపట్టి తనిఖీలు చేశామని చెప్పుకుంటున్నారు. అక్కడికి వెళ్లి ఏం చేశారని అధికారులను ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చామని జవాబిస్తు న్నారు. అయితే ఆ నోటీసులు ఎక్కడ అని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకపో వడం గమనార్హం. మామూళ్ల మత్తులో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో తమను ఎవరు ఏం చేయలేరు అన్న ధీమాతో సోలార్ ప్లాంట్ల యజమానులు ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేసి సోలార్ నిర్మాణంలో ప్రైవేట్, ప్రభుత్వ భూములెన్ని? కుంటలెన్ని? కబ్జాలెన్నో లెక్క తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.









### ఫిర్యాదు చేస్తే విచారణ చేస్తాం: రమాదేవి, ఆర్డీవో, మెదక్

టేక్మాల్ మండలంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదు అందలేదు. గతంలో ఏం జరిగిందో తెలియదు. ఫిర్యాదు వస్తే తప్పకుండా విచారణ చేపడుతాం.

# సిరి ఆధ్యాత్మికం

## శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం





## ఓం శ్రీ మాత్రే నమః

## దేవి దశనామ స్తోత్రము

*గంగా భవానీ గాయత్రీ;*
*కాళీ లక్ష్మీ సరస్వతీ।*
*రాజరాజేశ్వరీ బాలా;*
*శ్యామలా లలితా దశ॥*
*నమస్తే శరణ్యే శివే సానుకంపే;*
*నమస్తే జగద్వ్యాపికే విశ్వరూపే।*
*నమస్తే జగద్వంద్య పాదారవిందే;*
*నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥*

## చంద్రఘంట

*పిండజ ప్రవరారూఢ;*
*చండాకోపాస్త్రకైర్యుతా।*
*ప్రసాదం తనుతే మహ్యాం;*
*చంద్రఘంటేతి విశ్రుతా॥*

దుర్గామాత యొక్క మూడవ శక్తి నామము చంద్రఘంట నవరాత్రి ఉత్సవములలో మూడవ రోజున ఈమె విగ్రహమునకు పూజ పురస్కారములు జరుగును. ఈ స్వరూపము మిక్కిలి శాంతి ప్రదము, కల్యాణ కారకము. ఈమె తన శిరమున దాల్చిన అర్ధ చంద్రుడు ఘంటాకృతిలో ఉండుటచే ఈమెకు 'చంద్రఘంట' అను పేరు స్థిరపడింది. ఈమె శరీర కాంతి బంగారము వలె మిలలాడుచుండును. ఈమె తన పది చేతులలో ఖడ్గము మొదలగు శాస్త్రములను బాణము మున్నగు అస్త్రములను ధరించియుండును. ఈమె సింహ వాహన. ఈమె సర్వదా సమర సన్నాహయై యుద్ధ ముద్రలో ఉండును. ఈమె గంట నుండి వెలువడు భయంకర ధ్వనులను విన్నంతనే క్రూరులైన దైత్య దానవ రాక్షసులు, నాస్తికులు ఎల్లప్పుడూ గడగడలాడుచుందురు.

నవరాత్రి దుర్గా పూజల యందు మూడవ రోజు సేవ మిక్కిలి మహిమాన్వితమైనది. ఈ దినమున సాధకుని మనస్సు మణిపూరక చక్రమున ప్రవేశిస్తుంది. చంద్రఘంటాదేవి కృపవలన ఉపాసనకు దివ్య వస్తు సందర్శనము కలుగుతుంది. దివ్య సుగంధముల అనుభవము కూడా సిద్ధిస్తుంది. అట్లే వివిధములైన దివ్య ధ్వనులు కూడా వినిపిస్తాయి. ఈ దివ్యాను భవ లాభములకై సాధకుడు మిక్కిలి సావధాన చిత్తుడై ఉండాలి. చంద్రఘంటా మాత కృపవలన సాధకుని సమస్త పాపములు బాధలు తొలగిపోవును. ఈమె ఆరాధన సద్యఃఫలదాయకము.

ఈమె అనవరతము యుద్ధ సన్నద్ధురాలైయున్నట్లు దర్శనమిచ్చును. కనుక భక్తుల కష్టములను ఈమె అతి శీఘ్రముగా నివారించును. ఈ సింహ వాహనను ఉపాసించువారు సింహ సదృశ్యులై, పరాక్రమశాలురుగా నిర్భయలుగా ఉందురు. ఈమె ఘంటానాదము సంతతము భక్తులను భూతప్రేతాది బాధల నుండి కాపాడుచుండును. ఈమెను సేవించినంత మాత్రముననే శరణాగతుల రక్షణకై అభయ ఘంటా ధ్వనిస్తూ ఉంటుంది.

ఈ దేవి దుష్టులను అణచివేయుట యందును, హతమార్చుటయందును అనుక్షణం సన్నద్ధురాలై యుండునదియే అయిననూ, భక్తులకును ఉపవాసకులకును ఈమె స్వరూపము మిక్కిలి సౌమ్యముగాను ప్రశాంతముగాను కనపడుతుంది. ఈమెను ఆరాధించుట వలన సాధకులలో వీరత్వ నిర్భయత్వములతో పాటు సౌమ్యతయు వినమ్రతయు పెంపొందును. వారి కన్నుల కాంతులు ముఖవర్చస్సు శరీర శోభలు ఇనుమడించును. సద్గుణములు వృద్ధి చెందును. వారి కంఠస్వరములలో అలౌకికమైన దివ్య మాధుర్యము రాసిగా ఏర్పడును. చంద్రఘంటా దేవిని భజించెడివారు ఉపాసించెడివారు ఎక్కడికి వెళ్లినా వారిని దర్శించిన వారందరును సుఖశాంతులను పొందెదరు. ఇట్టి సాధకుల శరీరముల నుండి దివ్యములను ప్రకాశవంతములైన పరమాణువులు బహిర్గతములవుచుండును. ఈ దివ్య ప్రక్రియ సామాన్యుల దృష్టికి గోచరింపదు. కానీ ఉత్తమ సాధకులు వారి అన్యాయులు మాత్రం వీటిని గ్రహించి అనుభూతిని పొందగలరు. మనము త్రికరణ శుద్ధిగా విద్యుక్త కర్మలను ఆచరింపవలెను. పవిత్ర అంతఃకరణులమై చంద్రఘంటాదేవిని శరణుపొంది ఆమెను ఉపవాసించుట యందును ఆరాధించుట యందును తత్పరులము గావలెను. తదుపాసన ప్రభావమున మనము సమస్త సంసారిక కష్టముల నుండి విముక్తులమై సహజముగనే పరమపద ప్రాప్తికి అర్హులమగుదుము. నిరంతరము ఈ పవిత్రమూర్తిని ధ్యానించుచు మనము సాధనలో అగ్రగణ్యుల మగుటకు ప్రయత్నింపవలెను. ఆమె ధ్యానము మనకు ఇహ పరముల యందును పరమ కళ్యాణదాయకమై సద్గతులను ప్రాప్తింపజేయును.

దుర్గామాత యొక్క మూడవ శక్తి నామము చంద్రఘంట నవరాత్రి ఉత్సవములలో మూడవ రోజున ఈమె విగ్రహమునకు పూజ పురస్కారములు జరుగును. ఈ స్వరూపము మిక్కిలి శాంతి ప్రదము, కల్యాణ కారకము. ఈమె తన శిరమున దాల్చిన అర్ధ చంద్రుడు ఘంటాకృతిలో ఉండుటచే ఈమెకు 'చంద్రఘంట' అను పేరు స్థిరపడింది. ఈమె శరీర కాంతి బంగారము వలె మిలలాడుచుండును. ఈమె తన పది చేతులలో ఖడ్గము మొదలగు శాస్త్రములను బాణము మున్నగు అస్త్రములను ధరించియుండును. ఈమె సింహ వాహన. ఈమె సర్వదా సమర సన్నాహయై యుద్ధ ముద్రలో ఉండును. ఈమె గంట నుండి వెలువడు భయంకర ధ్వనులను విన్నంతనే క్రూరులైన దైత్య దానవ రాక్షసులు, నాస్తికులు ఎల్లప్పుడూ గడగడలాడు చుందురు.



సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా విభూషణ్"
చౌడూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

# దెబ్బతిన్నరోడ్లు మరమ్మతు చేయాలి

- ఎన్‌డీఆర్ ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులు జిల్లాకు ఐదు కోట్లు మంజూరు
- ఇంజనీరింగ్, మునిసిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు షార్ట్ టెండర్లు పిలిచి వెంటనే వేగంగా పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లాలోని మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల కోసం ఎస్డిఆర్ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.ఐదు కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు పనులు నెల రోజులలో పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని మున్సిపల్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లు, మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదన వెంటనే పంపించి ఆమోదం పొంది షార్ట్ టెండర్లు పిలిచి నెల రోజుల్లో రోడ్డు మరమత్తులు పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సిపిఓ బాల శౌరి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్ల అందజేత

## నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

**కౌల్చారం సెప్టెంబర్ 23 (సిరి న్యూస్)** గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం కౌల్చారం మండలంలో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్ల ను పంపిణీ చేశారు. కౌల్చారం మండలంలోని రంగంపేట, కౌల్చారం ,ఎనగండ్ల, గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్లను నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తమ సొంత నిధులతో గర్భిణీ మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మాతృదేవోభవ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ పౌడర్ ఐరన్ టానిక్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. మండల కేంద్రమైన కౌల్చారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రంగంపేటలోని శ్రీ రంగనాయక అంబిక ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు గోడ కృష్ణ ,బండి దేవన్న గారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి సయ్యద్ అక్రమ్ గోవర్ధన్ రమేష్, కొమ్ముల రవీందర్ గౌడ్, వెంకట్ గౌడ్ , సావిత్రి రెడ్డి,కంచర్ల నాగరాజు ,రమేష్, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తిచేయాలి



- విద్యా, వైద్య సౌకర్యాలు మెరుగు కు సీఎస్ఆర్ నిధులు
- జిల్లాలోని కంపెనీలు సామాజిక బాధ్యతగా సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు, సామాజిక బాధ్యత నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సి ఎస్ ఆర్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని పరిశ్రమలు కార్పొరేట్ రెస్పాన్సిబులిటీ ఫండ్ నిధులు ప్రతి పరిశ్రమ సామాజిక బాధ్యత లో భాగంగా రెండు శాతం నిధులు వెంటనే అందించాలన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు, అధికారులు సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిధులతో జిల్లాలో విద్యా, వైద్య సౌకర్యాల మెరుగుకు చర్యలు చేపట్టినట్లు జిల్లాలో ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకొని అవసరమైన అభివృద్ధి పనులు సిఎస్ఆర్ నిధులతో చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం, జిల్లాలోని పరిశ్రమల నుండి సమ్మతి పత్రాలు తీసుకొని వెంటనే పనుల అమలు కోసం అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తక్షణ జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో జడ్పిహెచ్ఎస్ తోగర్ పల్లి లో తరగతిగదుల నిర్మాణం పడదు మునిపల్లి ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం అంబేద్కర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ హత్నూర లో అవసరమైన పరికరాల ను సమకూర్చడం, సంగారెడ్డి లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడా పరికరాలు సమకూర్చడం వంటి పనులు వేగంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిఎస్ఆర్ నిధులతో చేపట్టే పనుల విషయంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ పరిశ్రమలకు ఇంజనీరింగ్ అధికారులకు విద్య వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు మధ్య సమన్వయం ఏర్పరిచి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జి ఏం డి ఐ సి తుల్జా నాయక్, సి పి ఓ బాలశౌరి, డి ఈ ఓ వెంకటేశ్వర్లు, బి సి సంక్షేమాధికారి జగదీష్, జిల్లా వైద్యాధికారిణి నాగనిర్మల, ఈ ఈ టి ఎస్ ఈ డెబ్ల్యూ ఐ డి సి శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- 18వ ఏట దుర్గమాతను నెలకొల్పడం ఎంతో అదృష్టం
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్

<

**పటాన్ చెరు, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్ గ్రామంలోని తన ఇంటి ఆవరణలో గత 18 సంవత్సరాల నుండి నెలకొల్పుతున్న దుర్గమాత సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరన్నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని తెలిపారు. అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని నీలం మధు ఆకాంక్షించారు.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు సెప్టెంబర్ 23 (సిరి న్యూస్)** : పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించబోయే సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సాకి చెరువు కట్టపై బతుకమ్మ పండగ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలతో పాటు, ప్రముఖ జానపద సినీ గేయ కళాకారులచే సంస్కృతిక విభావరి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ ఘాటు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బందితో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డి ఈ కృష్ణవేణి, ఏ ఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డీడీఎంఎస్‌లో బతుకమ్మ వేడుకలు

- పాల్గొన్న ఎస్‌టీవీసీ, పీఎంసీ చైర్పర్సన్ బండారి రాణి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్)** :(సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని దుర్గాబాయి దేశ్ ముక్ మహిళా సభ షార్ట్ టర్మ్ ఒకేషనల్ కోర్సెస్ యాజమాన్యం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆయేషా సిద్ధఖా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎస్ టి వి సి, పి ఎమ్ సి చైర్పర్సన్ బండారి రాణి హాజరైనారు.తెలంగాణ సంస్కృతిలో భాగంగా అనాదిగా వస్తున్న బతుకమ్మ పండుగ వేడుకలను యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. విద్యార్థినిలు సంప్రదాయ దుస్తుల లో,రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆనందోత్సవాలతో పాటలు పాడుతూ ఉపాధ్యాయునులతో, విద్యార్థులు కలిసి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలను కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బండారి రాణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళా గౌరవానికి ప్రతీక అని అన్నారు. పూలతో చేసే ఈ ఉత్సవం ప్రకృతి పట్ల మనకున్న అనుబంధాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ఈ వేడుకల ఉద్దేశమని తెలిపారు. అదేవిధంగా కళాశాల యాజమాన్యం తరపున అందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ మేనేజర్ ఉషారాణి, శ్రీవాణి, ఎస్తేరురాణి, మానస, షబాన, నాగమణి తో పాటు హైదరాబాద్ ఎస్ టి వి సి, పి ఎమ్ సి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహాల ఏర్పాటు




**గుమ్మడిదల, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్)** :విజయదశమి పండుగను పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గుమ్మడిదల మండలంలో దుర్గ భవాని అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేశారు. సోమవారం నుండి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనందున అందులో భాగంగా గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం గ్రామంలో శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారి సేవలో చాలామంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల నవీన్, కానుకుంట మాణిక్యం, గుండా రమేష్, కుమ్మరి శ్రీకాంత్, కమ్మరి సాయి, ప్రశాంత్, శివ అరవింద్, రాజశేఖర్, బాబు అదేవిధంగా వీరన్న గూడెం, గుమ్మడిదల, మంబాపూర్ లో అమ్మవారి మండపాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. నిత్యం పూజలతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది.

## వాసవి దేవాలయంలో శరణన్నవరాత్రి వేడుకలు

- 2 రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో శ్రీ వాసవి మాత అలంకరణ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్)** : సంగారెడ్డి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్న వరాత్రి వేడుకలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి పూజ ఆలయ కమిటీ చైర్మన్ తో పాజి అనంత కిషన్ దంపతుల ఆధ్వర్యంలో జరిగాయి. అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక కార్యక్రమాలను చేశారు. మొదటిరోజు అమ్మవారిని దుర్గామాత రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. దసరా నవరాత్రుల సందర్భంగా మంగళవారం రెండవ రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో శ్రీ వాసవి మాత అలంకరణ రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిరోజు అమ్మవారిని గొప్ప రూపంలో అలంకరిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు బాలూరి శంకర్, తాటికొండ జగదీశ్వర్, కన్నయ్యగారి మనోహర్, మిరియాల లక్ష్మీనారాయణ, సంతోష్ లు పాల్గొన్నారు. భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.






## శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భద్రకాళీ మాత

- శరన్నవరాత్రోత్సవాల్లో రోజుకో అలంకరణ



**గుమ్మడిదల సెప్టెంబర్ 23 (సిరి న్యూస్)** : బొంతపల్లి భద్రకాళీ మాత శరన్నవరాత్రోత్సవాలలో బాగా మంగళవారం నాడు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళీ సహిత వీర భద్రస్వామి ఆలయంలో భద్రకాళీ మాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు అమ్మవారికి గాయత్రీ దేవి అలంకరణలో అలంకరించడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హోమ గుండంలో హోమ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు యాదగిరి గౌడ్,పూజారి కృష్ణ ఉప్పునూతల అశోక్ గౌడ్, బాజా భాస్కర్ గౌడ్, పొన్నబోయిన రాజు, శ్రీమతి ఆశ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సురభి నాగేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ ఆలయ సిబ్బంది సోమయ్య, అర్చకులు పాల్గొన్నారు.




# పేదల స్వంత ఇంటి కల కాంగ్రెస్‌తోనే సాకారం



▪ చెరుకు శ్రీనివాస రెడ్డి

**నార్సింగి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** పేదల స్వంత ఇంటి కల సాకారం చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నార్సింగి మండల పైలెట్ ప్రాజెక్ట్ గ్రామమైన వల్లూరు లో పూర్తి అయిన చిన్నవల్లి రూప ఇంటి గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా చెరుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉచిత కరెంట్, సన్న బియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం, ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ఇప్పుడు పేదల స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు తప్ప ఇప్పటికి మండలంలో వేరే ఇళ్లు లేవని, మళ్ళీ కాంగ్రెస్ హయాంలోని ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో నార్సింగి ను దత్తత తీసుకుని అభివృధి చేస్తామని ప్రగల్భాలు పలికి, కనీసం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, వారి స్వంత అభివృద్ధి తప్ప ఇక్కడ ఇసుమంత కూడా అభివృద్ధి జరగలేదని ఎద్దేవా చేసారు. ఎన్నికలలో తాను ఓడిపోయినా మండలంలో అనేక అభివృధి కార్యక్రమాలకు నిధులు తీసుకుని వచ్చానని, ఒక్క వల్లూరు గ్రామానికే పైలెట్ ప్రాజెక్ట్ కింద 90 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించ గలిగానని, చేతల నాయకులు ఎవరో, కోతల నాయకులు ఎవరో అన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ కి భారీ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. తన స్వంత ఇంటి కలను సాకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు లబ్ధిదారు చిన్నవల్లి రూప కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిప్పిరి వినోద్ గుప్తా, చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, మత్స్య శాఖ మండల అధ్యక్షుడు సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు సంపత్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆనందాస్ సుధాకర్, చాకలి స్వామి, అఫ్సర్, ఆనందాస్ రాజు, పోచం రాజయ్య, పార్టీ నాయకులు జహీర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీ చైర్మెన్ కు సన్మానం



**చేగుంట సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** చేగుంట సహకార సంఘం అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టిన అయిత రఘురాములు ను మండల బంజారా సంఘం నాయకులు సన్మానించారు. మంగళవారం రోజున చేగుంటలో చైర్మన్ రఘు రాములు కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిక్యా నాయక్, సుభాష్ నాయక్, రాంజీ, బన్సీ, రాములు, లింబియా, లచ్చ వెంకటి, గన్యా నరేష్, వసురం,సిద్ధూ, బాలు,గనియా, వరుజ,గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# గూగుల్ మ్యాప్‌ని నమ్మి డ్రైవింగ్

▪ చెరువు కట్టపై ప్రక్ష్యక్షం



**చేగుంట సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** గూగుల్ మ్యాప్ ను నమ్మి ఓ ట్రాక్కు డ్రైవర్ రాంగ్ రూట్ కు వెళ్లి,గుంతలో ఇరుక్కుపోయి కనిపించింది. వివరాలకు వెళితే చేగుంట మండలంలోని వడియారం గ్రామ శివారులో గల మహా వీర్ పరిశ్రమకు వైజాగ్ నుంచి పేపర్ లోడ్ తో డీసీఎం వచ్చింది. డీసీఎం డ్రైవర్ సమీపంలోకి రాగానే, కంపెనీ దారి అర్థం కాక, గూగుల్ ని నమ్ముకొని, కంపెనీ పేరుతో రూట్ మ్యాప్ చూశాడు, గూగుల్ మ్యాప్ దారి స్థానిక కుంట కట్టవైపు చూపించింది. గూగుల్ మ్యాప్ ను నమ్ముకున్న డ్రైవర్ వాహనాన్ని ముం దుకు పోనివ్వగా, రైల్వే ట్రాక్ దర్శనమిచ్చింది. రివర్స్ లో వెన్నక్కి వస్తుంటే కుంట కట్టపై ఉన్న గుంతలో డీసీఎం ఇరుక్కుపో యింది. గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. చేసేదేమీ లేక, స్థానికులు క్రేన్ సాయంతో డీసీఎంని బయటకు లాగారు.

# ఆలయ భూమిని రక్షించాలి

- రహదారిపై గ్రామస్తుల రాస్తారోకో
- సుమారు గంట పాటు మెదక్ చేగుంట రహదారిపై ధర్నా
- ఆలయం చుట్టూ అడ్డుగోడలు పెట్టొద్దు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలో దుర్గమ్మ ఆలయం వద్ద గ్రామ కంఠం భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాచేశారని ఆరోపిస్తూ గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం చేగుంట మెదక్ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు ఆలయం ముందు 25 గుంటల భూమిని కబ్జా చేసి జేసిబి తో కందకాలు తీసి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టడంపై యువత అభ్యంతరం వ్యక్తం చేసి ఆలయం వద్దకు వెళ్లి పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆలయ భూములను రక్షించాలని సుమారు గంటపాటు రాస్తా రోకో ధర్నా నిర్వహించగా భారీగా వాహనాలు నిలిచి పోయాయి గ్రామస్తులు మాట్లాడుతూ అమ్మవారి చూపు గ్రామంలో పడకుండా అడ్డుగోడలు పెడతారా అంటూ ప్రశ్నించారు! గ్రామకంఠం ఆలయ ఆవరణ స్థలాన్ని వదలాలని డిమాండ్ చేశారు దుర్గామాత గుడి ముందు భూకబ్జా కాకుండా సమస్యను పరిష్కరిస్తామని డిఎస్పి నరేందర్ గౌడ్ గ్రామస్తులను సముదాయించాడు గ్రామస్తులు చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని భూరక్షణ కోసం చర్యలు తీసుకుంటానని శాంతియుత వాతావరణం లో సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు రామయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్,ఎమ్మార్వో మాలతి, తదితరులు ఉన్నారు.



# దుర్గామాతను దర్శించుకున్న సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా పట్టణ కేంద్రంలో నెలకొల్పిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రాంగణంలో భక్తులు తో, ప్రత్యేకంగా దుర్గాదేవి మాలలు ధరించిన, భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానం చేశారు, ఈ సందర్భంగా వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ అమ్మవారి దగ్గర తొమ్మిది రోజులపాటు, రోజుకో అవతారంలో, అమ్మవారు భక్తు లకు ప్రత్యేక దర్శన ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం వడ్ల నవీన్ కుమార్, మాసాయిపేట శ్రీనివాస్, కొండి శ్రీనివాస్, ఆంజనేయులు,సాయికుమార్ గౌడ్, మోహన్ నాయక్, స్వాములు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ దేవి గార్డెన్స్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు



- రెండవ రోజు గాయత్రి మాతగా దర్శనం భక్తుల తాకిడి
- సలాక రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- కుంకుమార్చన, హోమం



**తూప్రాన్, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్):** తూప్రాన్ దేవి గార్డెన్స్ లో నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతున్నాయి. సలాక రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో రెండవ రోజు అమ్మవారు గాయత్రి మాత రూపంలో అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, చండీ హోమం, గాయత్రి హోమం నిర్వహించగా, ఆలయం ప్రాంగణం భక్తుల సందోహంతో కిక్కిరిసిపోయింది. అమ్మవారి కృపకటాక్షం కోసం దూరదూరాల నుండి భక్తులు తరలివచ్చి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే దుర్గా మాత మాలధారణ స్వాములు దీక్షలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఉత్సవ వాతావరణంలో భక్తులు నవరాత్రి ఉత్సాహంతో నిండిపోయి 'జై గాయత్రి మాత' నినాదాలతో పూజా ప్రాంగణం ప్రతిధ్వనించింది.

# రేడియం లైట్ జాకెట్లు గ్రీన్ రెడ్ లైట్ స్టిక్స్ అందజేత



**చేగుంట సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలో ఊర చెరువు జాతీయ రహదారి వద్ద రేడియం లైట్ జాకెట్లు, గ్రీన్ అండ్ రెడ్ లైట్ స్టిక్స్ ను ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డికి గ్రామ ప్రముఖ సంఘ సేవకులు అయితా పరంజ్యోతి అందజేశారు. చేగుంట మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సాయంత్రం వేళ జాతీయ రహదారి 44 పై నుండి దాటుకుంటూ ఉర చెరువులోకి వెళ్లి బతకమ్మలను చెరువులో నిమజ్జనం చేయాల్సి ఉంటుంది. బతుకమ్మలతోవారు సాక్షితంగా రోడ్డు దాటేందుకు రోడ్డుపై వాహనాలు నిలుపుదల కోసం ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి పోలీస్ సిబ్బందికి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి,మస్కూరి వారికి లైట్ రేడియం జాకెట్లు,గ్రీన్ లైట్ రెడ్ లైట్ స్టిక్స్ అందజేశారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**వెల్దుర్తి సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :**(విద్యుత్ షాక్ తో బీహార్ కు చెందిన తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన వెల్దుర్తిలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన తాపీ మేస్త్రి నారాయణ శర్మ (37) స్నేహితులతో కలిసి వెల్దుర్తిలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కూలి పనులు ముగించుకొని ఇంటికి రాగా, ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇంటి పైకెక్కి నారాయణ శర్మతో పాటు తోటి మేస్త్రీలు కరెంట్ రిపేర్ చేస్తున్నారు. కరెంట్ రిపేర్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి కింద పడడంతో గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నారాయణ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సోదరుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.

# కాలేజీకి పంపడం తల్లిదండ్రుల బాధ్యత



- మత్తు పదార్థాల జోలికి పోకుండా పిల్లలపై నిఘా ఉంచాలి

**నార్సింగి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్ లు మాట్లాడుతూ పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా పంపే బాధ్యత తల్లిదండ్రుల దేనని అన్నారు. కళాశాలలో ఉత్తమ అర్హత గల అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు అయితే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని అన్నారు. కాలేజీలో అన్ని తరగతుల గదుల తో సహా కార్యాలయంలో సీసీ కెమెరాలు అమర్చబడ్డాయని, విద్యా బోధన విధానాన్ని, ఇతర కార్యకలాపాలను విద్యా కమిషనర్ నేరుగా పరిశీలిస్తారని అన్నారు. ఇప్పటి ప్రభుత్వ కళాశాలలు కార్పొరేట్ కళాశాలకు ధీటుగా విద్యా బోధన చేస్తున్నాయని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. పిల్లలను ఇంటి వద్ద సెల్ ఫోన్లు ఇవ్వకుండా చదువుకునేలా ప్రోత్సహించాలని, తద్వారా ఉత్తమ ఫలితాలను రాబట్టవచ్చని, పిల్లలకు మంచి భవిష్యత్తును అందివ్వచ్చని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం యాంటీ నార్కోటిక్స్ శాఖ తరపున సంజీవ్ మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల ను చూసి కూడా పిల్లలు మత్తు పదార్థాల కు అలవాటు పడతారని తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని అన్నారు. పిల్లల కదలికల పై పెద్దలు ఒక కన్ను వేసి ఉంచాలని, సిగరెట్, గుట్కా, మద్య పానం, గంజాయి ఇతరత్రా అలవాట్లకు దూరంగా ఉంచాలని అన్నారు. మత్తు పదార్థాల అలవాటు చెడు సహవాసాలతో కొంచం కొంచం గా మొదలయి క్రమంగా అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకునే వరకు తీసుకుని వెళతాయని, వారి నడవడిక పై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, నరసింహులు, గిర్మయ్య, వరలక్ష్మి, సల్మా సుల్తానా, గ్రేస్, శ్రీపాద రావు, వంశీ కృష్ణ, సంధ్య, రామకృష్ణ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత



**కొల్చారం సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** కూల్చారం మండల పరిధిలోని పెత్తర గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ కానుకగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెళ్ళు గారి శ్రీనివాస్ రెడ్డి నూతన వస్త్రాలు అందచేయడం జరిగింది.. గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసి గ్రామస్థుల ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికులకు దసరా పండుగ కానుకగా నూతన వస్త్రాలు అందచేయడం జరిగిందని, అంతేకాకుండా పంచాయతీ కార్మికులకు ఎల్లవేళల అండగా ఉంటానని కోరారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, మాడబోయిన మల్లేశం, కార్తీకరాజు జాజుల కొండయ్య. అష్రఫ్, ఎల్లయ్యా కుబ్, శంకరయ్య.తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**శివంపేట సెప్టెంబర్ 23 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గుండ్లపల్లి గ్రామంలో మొదటిసారిగా దుర్గామాత అమ్మవారిని నెలకొల్పారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవపేతంగా, వేదమంత్రాలతో, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మహేందర్ యాదవ్, ఆంజనేయులు గుప్తా, శ్రీశైలం యాదవ్, వినయ్ గౌడ్, సతీష్, తిరుపతి రెడ్డి, మైపాల్ రెడ్డి, మహేష్, వినోద్, కృష్ణ గౌడ్, గడ్డం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పోషక ఆహార వారోత్సవాలు



- గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య స్థితిపై పరిశీలన
- మండల వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్

**చేగుంట, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణ, లక్ష్యంగా, పోషణ అభియాన్ పేరిట మాసోత్సవాలను నిర్వహిస్తున్న ట్లు, మండల వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల,ఆరోగ్య స్థితిపై తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిలపై సమావేశం నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ ప్రభుత్వం కృషి చేస్తుందని సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకెళ్తుందని ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం ప్రతిఏటా సెప్టెంబర్ మాసంలో పోషణ అభియాన్ మాసాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ సందర్భంగా పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తల్లిపాల విశిష్టత గురించి తెలిపారు..ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్,సూపర్వైజర్,ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు, రేణుక, పద్మ, వాణి, సుగుణ, కొండి మమత,గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు

- ఐసీడీఎస్ సూపర్వైజర్ వసుమతి, సంతోష
- డాక్టర్ సాయి సౌమ్య



**శివంపేట్, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** శివపేట మండలంలోని శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉండాలని అక్కడ వచ్చిన ప్రతి ఒక్క మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించడం జరిగింది మరియు పోషణ లోపం ఉన్న పిల్లలని కూడా పరీక్షలు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా దొరికే 40 రకాల ఆకుకూరలను సేకరించి అక్కడ ప్రదర్శించి వాటిలో ఉన్న పోషక విలువల గురించి తెలియపరిచి ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో సేంద్రియ పంటలతో పండించే వంటకాలను మాత్రమే తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో శివంపేట సూపర్వైజర్స్ సంతోష వసుమతి మరియు స్థానిక డాక్టర్ సాయి సౌమ్య,అంగన్వాడీ టీచర్లు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

# గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ సమావేశం




**చేగుంట సెప్టెంబర్ 23 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చెగుంట మండలంలోని, ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టు గ్రామం అయిన జైత్రం తండాలో గ్రామంలో ఎస్.ఎం. సేగల్ ఫౌండేషన్, హెచ్ డి ఎఫ్సి బ్యాంక్,పరివర్తన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో (గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్) సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో టెక్నికల్ నిపుణులు నాగేశ్, రమేష్, రైతులకు వరి పంటలో ప్రతి దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మట్టిపరీక్ష ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవులు, ఎన్పీకే,మోతాదు వంటి అంశాలను వివరించారు. రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ ప్రశ్నలు అడిగి చురుకైన చర్చలో పాల్గొన్నారు. ప్రాజెక్ట్ మేనేజర్ గౌతమ్ రైతులను ఉత్సాహపరుస్తూ "రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరించి, శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే పంట దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి. ప్రతి రైతు మట్టిపరీక్షలు చేసి, సిఫారసు చేసిన విధంగా ఎరువులు, సూక్ష్మ పోషకాలు వాడితే దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చు" అని సూచించారు.ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ మిథిలేశ్ కుమార్,- జైత్రం తండా ఇన్చార్జ్ వ్యవసాయ నిపుణుడు మనీదీప్ ప్రజ్ఞా,సిరి కమ్యూనిటీ మొబిలైజర్ రఘువేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి వాహనం బోల్తా

- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



**నార్సింగి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** అతివేగంగా ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కార్ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన మండల పరిధిలోని జాతీయ రహదారి 44 జప్తి శివునూరు వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న ఫార్చ్యూనర్ కార్ ను డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడం తో అదుపుతప్పి బోల్తా పడి నుజ్జు నుజ్జు అయ్యింది. బోల్తా పడిన వాహన పరిస్థితిని చూస్తే, అందులో ప్రయాణిస్తున్న వారు ఎవరూ బ్రతికి ఉండరు అన్న విధంగా మారింది. అదృష్టవశాత్తు వాహనంలో డ్రైవర్ ఒక్కడే ప్రయాణిస్తుండడం తో పెను ప్రమాదం తప్పి, డ్రైవర్ స్వల్ప గాయాల తో బయట పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ బీమరి సృజన సిబ్బంది తో పాటు సంఘటనా స్థలానికి చేరుకుని, డ్రైవర్ ను చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# కాశి పౌరదేవికి బయలుదేరిన బతుకమ్మ తండావాసులు



**కౌడిపల్లి సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని బతుకమ్మ తాండ లో బంజారాల ఆరాధ్య దైవమైన సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవి 21 రోజుల మాల ధరించిన మాలాదారులు మాల విరమించుకోవడానికి మంగళవారం మహారాష్ట్రలోని బంజారాల కాశి పౌరదేవి మాత ఆలయానికి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు తండాలోని ఆలయం వద్ద గురుస్వాములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌరదేవి చేరుకొని ఈనెల 26 లలిత్ పంచమి శుక్రవారం రోజున మాలవిరమణ చేసుకుంటామని మాలాదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి పద్య్య నాయక్, డాక్య ,లాల్య , రమేష్ ,జగన్ , అనిల్ , శ్రీను, నరేష్, మహేష్, కిషన్ ,పత్లోత్ జగన్ ,దుర్గ్య, దశరథ్ ,ప్రవీణ్, మహేష్ కుమార్, మెగావత్ రమేష్ , ముడవత్, కుమార్ సిద్ధు, అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నిర్ణయాలతో ఎంతో మేలు




- బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యాపారాలకు ఎంతో ఊతమిచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని ఆటోనగర్ గల వాసు మోటార్స్ హీరో షోరూం వద్ద బీజేపీ శ్రేణులు మోడీ, ఎంపీ రఘునందన్ రావ్ ల చిత్రపటాలతో అభినందన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ తీసుకునే సాహసోపేత నిర్ణయాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆటో మొబైల్ రంగంలో కార్లపై లక్షకు పైగా తగ్గింపు, టూ విల్లర్ వాహనాలపై రూ 10వేల నుంచి రూ 15వేల వరకు తగ్గింపు లభిస్తుందన్నారు. మోడీ నిర్ణయాలతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు ఎంఎల్ఎన్ రెడ్డి, నల్లాల విజయ్, రంజిత్ రెడ్డి, శంకర్, వడ్ల జనార్దన్, బెండ వీణ,శివ పట్టణ బీజేపీ అధ్యక్షులు నాయిని ప్రసాద్, హీరో షోరూం యజమాని బండ నరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- నూతన కాలనీలలో వరద
- త్వరలో రూ. 6 కోట్లతో బాక్స్ డ్రైనేజీ పనులు
- జాతీయ రహదారి నుండి విజేత కాలనీ వరకు నూతన సీసీ రోడ్డు




**పటాన్ చెరు, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో వరద నీరు మూలంగా ఏర్పడుతున్న సమస్యకు శాశ్వత ముగింపు పలుకుతూ అతి త్వరలో ఆరు కోట్ల రూపాయలతో బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తంగి పరిధిలోని విజేత కాలనీ, చిట్కుల్ పరిధి లోని ఓడిఎఫ్ కాలనీ, రమణయ్య ఎంక్లేవ్, నాగార్జున కాలనీ, రాధమ్మ కాలనీ, బాలాజీ నగర్, బృందావన్ కాలనీ, రాయల్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయంగా పర్యటించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. స్వయంగా ప్రజలను కలిసి వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ముత్తంగి, ఇస్నాపూర్ చెరువుల నుండి అలుగులు పారుతూ జాతీయ రహదారి మీదుగా ప్రవహిస్తున్న నీటిని కాలనీలలోకి వెళ్లకుండా నూతన బాక్స్ డ్రైనేజీ ద్వారా చిన్న వాగు లోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న నూతన కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇస్నాపూర్, ముత్తంగి చిట్కుల్ గ్రామాల పరిధిలో ఇటీవల పదుల సంఖ్యలో నూతన కాలనీలు ఏర్పాటయ్యాయని, వాటిలోనూ మౌలిక వస్తువుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ముత్తంగి పరిధిలో గల ఎంక చెరువు సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని.. 29వ తేదీన జరగనున్న బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువు ప్రాంగణంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను రెండు రోజుల్లో తొలగించాలని అధికారులను ఆదేశించారు. గుర్రపు డొక్క తొలగింపు యంత్రాన్ని వెంటనే పంపించాలని హెచ్ఎండిఏ ఉన్నత అధికారులకు సూచించారు. జాతీయ రహదారి విస్తరణ పనుల మూలంగ గత కొన్ని నెలలుగా ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనీలకు మంచినీటి సరఫరా ఆగిపోయిందని, వెంటనే మంచినీటి పైపులైన్ల పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని నేషనల్ హైవేస్ డీ ఈ రామకృష్ణ ను ఆదేశించారు. పటాన్ చెరు నుండి రుద్రారం వరకు జాతీయ



రహదారిపై వరద నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. ముత్తంగి గ్రామ పరిధిలోని విజేత కాలనీలో అతి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ఎజెండా అని.. వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు.



# హైవే పనులను అడ్డుకున్న పోతిరెడ్డిపల్లి కాలనీ వాసులు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లిలో మంగళవారం హైదరాబాద్‌ముంబై 165 నేషనల్ హైవే విస్తరణలో భాగంగా రోడ్డు కిరువైపులా ఉన్న దుకాణ సముదాయాలను తొలగిస్తూ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న కాంట్రాక్టర్ ను నిలదీస్తూ పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు, దుకాణాల యజమానులు మంగళవారం పనులను ఆపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పొన్న శంకర్ రెడ్డి, రాజు, అరవింద్ రెడ్డి మాట్లాడుతూ హైవే అథారిటీ డిఇఇ రామకష్ణ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై వన్ సైడ్ ఉన్నవారికె నష్టం కలిగిస్తు రోడ్డుకు మరోవైపు ఉన్న వారికి లాభం కలిగేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి, హైవే అథారిటీ అధికారులకు తప్పుడు నివేదికలు ఇస్తూ రోడ్డు పనులను కొనసాగిస్తూ కాంట్రాక్టర్ కు వక్తాసు పలుకుతు




న్నారని పేర్కొన్నారు. 1992లో గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకొని నిర్మించుకున్న వాటిని తొలగిస్తూ తమకు తీరని నష్టం కలిగిస్తున్నారన్నారు. రోడ్డు సెంటర్ నుంచి రెండు వైపులా 100 ఫీట్లు తీసుకోవాలని కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ కోర్ట్ ఆర్డర్ ను ధిక్కరించి ఒకవైపు 85 ఫీట్లకు పరిమితం చేసి మరోవైపు 115 ఫీట్లు వెడల్పును చేస్తూ తమకు నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1298 కోట్లతో చేస్తున్న ఈ పనుల్లో నాణ్యత కరువై తరుచూ ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు వెడల్పులు న్యాయబద్ధంగా, నాణ్యతతో వేయాలని వేసేలా చూసి, డి ఇఇ పై తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.



# ఘనంగా పోషణ మాసం

- మహిళల ఆర్థిక, సామాజిక స్థాయిని బలోపేతం చేయాలి
- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరి పద్మజ రమణ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరి పద్మజ రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె, మహిళల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ అందిస్తున్న సేవలను వివరించి, మహిళల ఆర్థిక, సామాజిక స్థాయిని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం, మహిళలకు శ్రీమంతాలు చేసి బతుకమ్మ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, ప్రత్యేక అధికారులు ఎస్.వి. భారతి, నిత్య, సునీత, సీడీపీఓ చంద్రకళతో పాటు ఇతర విభాగాల అధికారులు కూడా పాల్గొన్నారు.



# గీతం పరిశోధక విద్యార్థిని రమాదేవికి డాక్టరేట్







**పటాన్ చెరు, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** రుద్రారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, (హైదరాబాద్) లోని ఈఈసీఈ విభాగం పరిశోధక విద్యార్థిని డి.రమాదేవి డాక్టరేట్ కు అర్హత సాధించారు. మీనో ఓఎఫ్డీఎం ఫ్రేమ్ వర్క్ కోసం పీ ఏ పీ ఆర్ తగ్గింపు, నిర్మాణాత్మక నమూనా కోసం ఆప్టిమైజ్డ్ టెక్నిక్ ల అమలు'పై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ ప్రొఫెసర్ పి.త్రినాథరావు మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రమాదేవి ఆర్థోగోనల్ ఫ్రీక్వెన్సీ డివిజన్ మల్టీప్లెక్సింగ్ (ఓ ఎఫ్ డీ ఎం), యూనివర్సల్ ఫిల్టర్డ్ మల్టీక్యారియర్ (యూ ఎఫ్ ఏం సీ) సిస్టమ్ లపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. హై పీక్-టు-యావరేజ్ పవర్ రేషియో (పీ ఏ పి ఆర్ ) యొక్క దీర్ఘకాలిక సవాలును పరిష్కరించడానికి, ఆమె ఒక వినూత్న డీకంపోజ్డ్ సెలెక్టివ్ మ్యాపింగ్ (డీకాంప్-ఎస్ ఎల్ ఎం) టెక్నిక్ ను ప్రతిపాదించిందన్నారు. (పి ఏ పీ ఆర్) ను సమర్థవంతంగా తగ్గిస్తుంది, అదే సమయంలో స్పెక్ట్రల్ సామర్థ్యాన్ని కొనసాగిస్తూ, మ్యాట్ లాబ్ అనుకరణల ద్వారా ధృవీకరించిన సిస్టమ్ పనితీరును మెరుగుపరుస్తుందని వివరించారు. డాక్టర్ రమాదేవి అధ్యయనం 5 జీ, అంతకు మించి కమ్యూనికేషన్ నెట్ వర్క్ లకు కీలకమైన అవసరాలైన మెరుగైన బిట్ ఎర్రర్ రేట్ (బి ఈ ఆర్), తగ్గిన అవుట్-ఆఫ్-బ్యాండ్ రేడియేషన్ ను ప్రదర్శించే ఎన్ హాన్స్ మెంట్ అసిమెట్రిక్ అరిథ్మెటిక్ కోడింగ్ (ఈ ఏ ఏ సీ), లాగ్ కంపాండింగ్ వంటి అధునాతన పద్ధతులను మరింత అన్వేషించినట్టు పేర్కొన్నారు. డాక్టర్ రమాదేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీ వీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు.

## చిట్కుల్ స్వయంభూ తుల్జా భవాని మాత

# ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**పటాన్ చెరు సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల శ్రీ స్వయంభూ తుల్జా భవాని మాత దేవాలయాన్ని మంగళవారం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమానికి లక్ష రూపాయల సొంత నిధులను విరాళంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయంభూగా వెలసిన అమ్మవారి దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## తల్లి చేతుల మీదుగా షాపును

# ప్రారంభింపచేసిన తనయులు



**సదాశివపేట. సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** సదాశివపేట లోని శాస్త్రి రోడ్డు లో ఏ వన్ బ్యాంగిల్స్ స్టోర్ ను రీ ఓపెనింగ్ చేయడం జరిగింది. మాతృదేవోభవ అనే పదాన్ని అక్షరాల చూయించిన ఏ వన్ బ్యాంగిల్ స్టోర్ ఏర్పాటుదారులు అబ్దుల్ వహాబ్, అబ్దుల్ రౌఫ్ లు వారి తల్లి అమీనాభి చేతుల మీదుగా బ్యాంగిల్స్ స్టోర్ ను రీఓపెనింగ్ రిబ్బన్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ వహాబ్, అబ్దుల్ రౌఫ్ లు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొని మమ్మల్ని వ్యాపారంలో ఉన్నత స్థాయిలోకి తీసుకురావడం జరిగింది అన్నారు. తమ తల్లి ద్వారా షాపును రీఓపెనింగ్ చేయడం అనేది చాలా సంతోషకరంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి వాజిద్, అబ్దుల్ అయూబ్, అబ్దుల్ రెహమాన్, ఎండి రజవాన్, ఎండి అక్బర్, ఎండి నిజాం, సాయి కృష్ణ, సోలాపురం నవీన్ కుమార్, సోలా పురం శ్రావణ్ కుమార్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆహ్వానం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలోని సన్ రైస్ హాస్పిటల్ రోడ్డు లో ఈనెల 25 తేదిన మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ శక్తి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు. ఈ ఆహ్వాన పత్రిక అందించిన దాంట్లో మధుసూదన్ రెడ్డి, జీవి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

# రోడ్డు పనులకు మరమ్మత్తులు

- **వట్టి పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి**



**అల్లాదుర్గం సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలం లోని కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు పనులను వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరమ్మతులు చేపడుతున్నారు. 200 మీటర్ల సిసి రోడ్డు శాంక్షన్ అయింది. రోడ్డులో మరమ్మతులు చేస్తుండగా పైపు పగిలిపోయింది. తెలుసుకున్న శేషారెడ్డి ఇరిగేషన్ వారికి పంచాయతీరాజ్ శాఖ వారికి తెలియజేశాడు. త్వరలో రోడ్డు మరమ్మత్తులు పునర్మానం పనులు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, కిషన్ సెల్ అధ్యక్షుడు బేతాయ, అల్లాదుర్గం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సదానందం, సురేష్ సెట్, కొంక శ్రీశైలం, ముజీబ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎస్పీ, డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మి శేషరెడ్డి



**అల్లాదుర్గం సెప్టెంబరు 23(సిరిన్యూస్) :** (మెదక్ జిల్లా ఎస్పి, డి.ఎస్.పి శ్రీనివాసరావు ని మెదక్ జిల్లా ఆదణపు ఎస్పీ ఎస్. మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి కొప్పుల శేషారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు దేశ్ పాండే నర్సింలు సురేష్ షెట్ తుకారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణ శివారు లోని వెంకటాపూర్ జర్నలిస్ట్ కాలనీ వద్ద సంత్ శ్రీ తపస్వి రామ్ రావ్ ట్రస్ట్ స్థలంలో భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా భోగ్ బండర్ అన్నదాన కార్య క్రమానికి విచ్చేసిన శ్రీ భవాని అమ్మవారి దీక్ష స్వాములందరికీ ఇంత పెద్ద ఎత్తున భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరంలో ఇదే భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు బంజారా భవన్ నిర్మాణం కోసం నాకు వినతి పత్రం అందజేసిన మళ్లీ సంవత్సరం తిరిగేసరికి ఇదే భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో మళ్ళీ ఈ సంవత్సరం పాల్గొని బంజారా భవన్ కొరకు 2 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , మన నారా యణఖేడ్ నియోజకవర్గంలోని చాలా తాండాలలో రోడ్లు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు.



నియోజకవర్గంలోని తాండాలకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని మంత్రి ని కోరగానే వారు వెంటనే స్పందించి 20 కోట్ల రూపాయల నిధులను పలు తండాల రోడ్ల కొరకు మంజూరు చేయడం జరిగిం దన్నారు. గతంలో మా నాన్న స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నపుడు సిర్గాపూర్ గ్రామ కేంద్రంలో రామ్ రావ్ మహారాజు వచ్చినప్పుడు ఒకేసారి 16 తాండాలకు విద్యుత్ సరఫరాను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నారాయణ జాదవ్,సర్దార్ నాయక్, కిషన్ నాయక్, రాంచందర్ నాయక్ మాజీ ఎంపీటీసీ, భవాని అమ్మవారి దీక్ష స్వాములు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కుంపులో అందోల్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినిల విజయం



**అందోల్ సెప్టెంబర్ 23 (సిరిన్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం జిల్లా పరిషత్ హై స్కూల్ అందోల్ విద్యార్థినీలు సంగారెడ్డి లో జరిగే మార్షల్ ఆర్ట్ అకాడమీ ఇండియా రాష్ట్రస్థాయి బెల్ట్ ఎగ్జామ్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ అందోల్ కు చెందిన 8 మంది విద్యార్థినీలు బెల్టులు,సర్టిఫికెట్లు సాధించారు. సాధించిన వారికి పాఠశాల ప్రిన్సిపల్ దేవిదాస్, మాస్టర్ మురళి విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్షిత, శ్రీ వైష్ణవి, హర్షిని, శ్రీ తేజ, ఆకాంక్ష, శరణ్య, అక్షర, శ్రీ వాణి, బెల్టులు సాధించారు. కుంపు వంటి యుద్ధ క్రీడలో అమ్మాయిలు విజయం సాధించారు

# దసరాకు వెళ్తున్నారా జర భద్రం

- జోగిపేట ఎస్ఐ పాండు




**అందోల్ సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** నియోజకవర్గం బతకమ్మ, దసరా పండుగలకు సెలవులు రావడంతో చాలా మంది సొంత గ్రామాలకు ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తుంటారు. ఊర్లకు వెళ్ళేటప్పుడు ఇంటి బయట ఒక లైట్ వేసి ఉంచాలి. అనుమాన స్పదంగా తమ విధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికపై అనుమానం వస్తే 100 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని జోగిపేట ఎస్ ఐ పాండు అన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా రెండవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు, తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ, ఇంటర్ ఇంటర్మీడియట్ విద్యాశాఖల ఆధ్వర్యంలో రెండవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్ర దాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి, సాంప్రదా యాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి, పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు ఉద్యోగులు విద్యాశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బతుకమ్మ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవింద్ రామ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన



**సదాశివపేట. సెప్టెంబర్ 23 (సిరి న్యూస్) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బంగారం రాత్రి పట్టణంలోని హనుమాన్ చాలీసా చాలా అర్చన వెయ్యి మందితో అంగరంగ వైభవంగా నిర్వహించారు హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన కార్యక్రమానికి పట్టణ పరిధిలోని హిందువులు భారీగా హాజరై పూజావంతం చేశారు.